Reg. No. M. 3152.

15-4-49 శుక్రవారము

# మంత్రిగా సుబ్బరాయన్ ఖాయం

జమీన్ రైతు

2 అణాలు 'THE ZAMIN RYOT' An Andhra National Kisan Weekly, Nellore.

సంపుటి 20 | సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు | సంచిక 15



గవర్నర్‌తో క్రొత్త మంత్రివర్గం: కూర్చున్నవారు కుడినుండి డాక్టర్ రాజన్, గవర్నరు, ప్రధాని కుమారస్వామిరాజా. నిల్చున్నవారు కుడినుండి భక్తవత్సలం, చంద్రమౌళి, సంజీవరెడ్డి, పరమేశ్వరన్, గోపాలరెడ్డి, మాధవమీనన్, సీతారామరెడ్డి, ఏ. బి. షెట్టిగారలు.

## సుబ్బరాయన్ ప్రధానయ్యుంటే ప్రకాశంపంతులు రివిన్యూ మంత్రిగా వచ్చివుండేవాడట

సెనేట్‌లోగూడా క్షణక్షణం పోరాటంసాగి ఆసలుకే ముప్పువచ్చేదనే భావంవల్లనే యిది పడగొట్టారనే వదంతిగూడా వ్యాప్తిలోవున్నది.

* * *

ఇప్పుడుగూడా తమిళనాడును ఏకత్వం చెయ్యాలనే కారణంతోను, సుబ్బరాయన్ మూలాన పరికాశం మూలా ఒకటి మళ్లీ రంగా

కొరకు 8 వ పేజీలో—



శ్రీ బెజవాడ గోపాలరెడ్డి



శ్రీ నీలం సంజీవరెడ్డి



శ్రీ హాలహర్వి సీతారామరెడ్డి



శ్రీ కల్లూరు చంద్రమౌళి

## మద్రాసు మంత్రివర్గ విస్తరణలో తెలుగుమంత్రి ఎవరు?

మనమనుకున్నట్లు మంత్రులసంఖ్య పెరగక పోయినా, మంత్రివర్గంలో కొన్ని మార్పులుమాత్రం జరిగినవి. ఇంకా కొన్ని మంత్రివర్గ ఏర్పాట్లు జరుగ నున్నవి. డిప్టీమంత్రులు లేక పార్లమెంటరీ సెక్రెటరీల నియామకం నిల్వలోవున్నవి. తమిళ మంత్రివర్గ విస్తరణమాత్రం 18 తేది శాసనసభలోపలనే జరుగ వచ్చునని; తెలుగు, క్రైస్తవ నియామకంమాత్రం కొంత ఆలస్యమౌతుందని అంటున్నారు.

* * *

గత మంత్రివర్గంలోనుండిన గురుపాదం, కూర్మయ్య యిద్దరూ పోయారు. రెడ్డిగారు ఎవర్నీ అడక్కుండా, కాంగ్రెసేతరుణ్ణి నిర్ణయించినాడు గాబట్టి అయనలోగూడా గురుపాదం పోవడం సహజమే గాని, కూర్మయ్యమంత్రి పోవడం మాత్రం అనుకోకుండాజరిగిందని కొందరు భావిస్తున్నారు. ఇతరదృష్టిలో ఆయనమీద ఎన్నో ఫిర్యాదులుండడంగాక, తెలుగు హరిజనసభ్యులే ఆయనకు తీవ్ర వ్యతిరేకులైనారు. అందువల్ల పోక తప్పిందిగాదు. వీరికిబదులు వెనక ప్రకాశంమంత్రిత్వంలో పార్లమెంటరీ సెక్రెటరీగావుండిన పరమేశ్వరన్ (హరిజన్) రావడం తటస్థించింది. రాయలసీమకు అధిక ప్రాతినిధ్య మివ్వడంవ్వల్లనే నీలం సంజీవరెడ్డిగారికి మంత్రిత్వం లభ్యమైంది. ఇప్పటికే రాయలసీమకు 2, తక్కిన ఆంధ్రజిల్లాలకు 2 మంత్రిత్వాలు ఏర్పడ్డవన్న మాట.

* * *

ఇకపోతే అన్ని పక్షాలకు స్థానమిచ్చేభావంతో మరిఅర్గురు మంత్రులను నియమిస్తారన్న సూచన ఢిల్లీలో ఎగిరిపోయింది. అట్లా కాకుండావుంటే సుబ్బరాయను, విశ్వనాథం, కిరంబలుగూడా మంత్రిత్వంలోకి వచ్చివుండేవారు. విశ్వనాథం రివిన్యూ మంత్రిగాగూడా నియమింపబడేవాడు. అంటే జమీన్‌దారీ రద్దుబిల్లును వ్యతిరేకించిన ముగ్గురూ మంత్రులుగావడం, రద్దుబిల్లును పట్టుదలతో ప్రవేశపెట్టిన కళా వెంకట్రావుగారు లేకుండా పోవడంమూలాన జమీన్‌దారీరద్దు బిల్లు గవర్నర్ జనరల్ ఆమోదంపొందివున్నా అది నిష్ప్రయోజనమైపోయివుండేది. అందువల్లనే అధిష్ఠానవర్గంలో కూర్చొనివుండిన కళా వెంకట్రావు యీ సూచనను పడగొట్టినాడు అనే వదంతి ప్రబలినది. కాని యీ సూచన ఎవరివల్ల ఎగిరిపోయివున్నా జమీన్‌రైతుల దృష్ట్యా అభినందింపదగిందే.

మరొకవాదంగూడా - అర్గురు వ్యతిరేకపక్షంవారికి స్థానమిచ్చినయెడల వారి మూలాన ప్రజాహృదయపరివర్తనంకాని కారణమున

శుభ వార్త

వెంకటగిరి అమెచ్యూర్ ఆర్టిస్ట్సు అసోసియేషన్

వారు మే - జూన్ - జూలై మాసములలో

ఆత్రేయగారి

"ఈనాడు" "యన్. జి. ఓ."

(ఆంధ్రనాటక కళాపరిషత్తులో ప్రథమ బహుమానములు పొందినవి.)

డాక్టరు కోట్నీస్

అను నాటకములతో ఆంధ్రదేశ పర్యటనకు సిద్ధముగానున్నారు.

కంట్రాక్టు వివరములకు — ఎ. ఎ. ఎ. వెంకటగిరి టవున్.

24—4—49 ఆదివారం

శ్రీ వెంకటగిరి రాజావారి హాలులో

డాక్టరు కోట్నీస్

రాత్రి 9—30 గంటలకు ప్రదర్శింతురు.

# ఖుదీరాం స్మారకచిహ్నాన్ని బహిర్గతపరచ నెహ్రూ నిరాకరించడం విచిత్రంగావుంది

## లోకాభిరామాయణం ★ చండి జగన్నాథం

ఖుదీరాంబోస్, చంద్రశేఖరఆజాద్-ఈ రెండు పేర్లను ప్రజలు ఈమధ్య విన్నారు. పండిత జవహర్‌లాల్ నెహ్రూ నామధేయంకూడా ఆ పేర్లతోపాటుగా పత్రికలలో ప్రకటించారు.

పండిట్‌జీ 1931 లో అకస్మాత్తుగా ఒక మధ్యవయస్కుడైన కేతోరాణిని ఆనందభవనంలో ఎదురుగుండా చూడడం తటస్థించింది. నాడ వచ్చిన ఆ వ్యక్తి పేరుకూడా పండిట్‌జీ. ఆ పండిట్‌జీని ఈపండిట్‌జీ-పెదపండిట్‌జీని చిన పండిట్‌జీ-ఒకప్రశ్న అడిగినాడు. అందుకు సరైన సమాధానంచెప్పడం తనచేతకాలేదని నెహ్రూ ఆత్మకథలో చెప్పుకున్నాడు.

ఆ ప్రశ్న యిది: "వ్యక్తిగత హింసావాద వుద్యమాన్ని మానుకోవలసిందని గాంధీజీమమ్మల్ని కోరుతున్నారుగదా, బాపూ, యింతవరకు బందిఖానాలోవున్న డిటెన్యూలవిడుదల, ఇతర రాజకీయ శిక్షితులవిడుదలజరిగే ఆశకూడాలేదు-పైగా ప్రభుత్వపువైఖరి మరింత దౌర్జన్యంలో కూడినదై వున్నది-నిరాయుధులైన అహింసావాదులపై సర్కార్‌వారి హింసాకాండకు మితిలేదు-ఈసందర్భంలో ఏకారణంవల్ల మమ్మల్ని మా వుద్యమాన్ని మాను కోమంటారు?"

పైప్రశ్నకు సమాధానం చిమ్మట దేశంలో వ్యాపించిన అతివాద ప్రజాఉద్యమాలలో, కార్మిక కర్షక పోరాటములలో ఇంకొకవిధంగా లభ్యమైనది. శ్రీ ఆచార్య, నరేంద్రదేవ్, సంపూర్ణానంద, పురుషోత్తమదాసుటాండన్ ఇత్యాదిముఖ్యులతో చర్చలు జరిపి, వ్యక్తిగత హింసావాదులు చాలావరకు తమఉద్యమాన్ని విరమించుకొన్నారు.

ఆనాడా ప్రశ్న వేసిన ధీరుడైన చినపండిట్‌జీ భారత విప్లవోద్యమంలో ప్రముఖపాత్రను వహించినాడు. భగవత్‌సింగ్ బృందం ఆనయకు పెట్టుకున్న ప్రియమైనపేరు పండిట్‌జీ. అది దొంగపేరు. పోలీస్‌వారిని మోసంచేసినపేరు. అలహాబాద్ పార్కులో మిలిటరీతో పోరాడి ఆయన కడపటి ప్రాణం విడిచినాడు. సజీవంగా తాను సర్కార్‌వారిపరం కానన్నాడు. ఆపార్కును తదనంతరం ఆజాద్ పార్కు అని నామకరణం చేశారు.

చిన పండిట్‌జీ నిజమైనపేరు చంద్రశేఖర ఆజాద్. ఆయన తల్లికి సహాయార్థం కొంత సొమ్ము పంపి, ఇంకా కొంత సహాయంచేయుస్తానని ప్రధానమంత్రి పండిట్‌జీ తెలియజేశాడు. పంజే మాతరం అన్నందుకు 16 ఏండ్ల వయసులో 32 కొరడాదెబ్బలుతిని, బ్రిటిష్ ప్రభుత్వానికి గర్భశత్రువైనవాడు ఆజాద్.

శ్రీ జవహర్‌లాల్ నెహ్రూయే ఖుదీరాం బోస్ స్మారకచిహ్నాన్ని బహిర్గతం చేయుదానికి నిరాకరించినాడు. ఖుదీరాం అవలంబించిన పద్ధతి తనకు అంగీకారంకాకుగనక, ఆ వీరుని స్మృతిచిహ్నాన్ని తాకనని ఈనాడు నెహ్రూజీ అనడం విచిత్రంగావుంది.

భగత్‌సింగ్ విషయంలో గాంధిజీ అవలంభించిన ఛాందసపువైఖరిని దేశంహర్షించలేదు; అతివాదలోకం ఆ వైఖరిని క్షమించలేదు. ఐతే మహాత్మునికి అంతటి ఛాందసం వుండడం మనకు ఇష్టమైనా కాకపోయినా, మహామహుడైన ఆ మహాఛాందసుని తత్వంలో కొంత సమర్థింపుకు అవకాశంవుంది. బాపూజీకి దేశంకన్న సత్యమే ముఖ్యం. సత్యంకన్న అహింస ముఖ్యం.

కాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ నూటికి నూరుపాళ్లు అహింసావాది ఎన్నడు ఐనాడు? గాంధియుగంలో నడిచిన స్వాతంత్ర్యసంగ్రామంలో విధిలేక నెహ్రూజీ అహింసావిధానము అవలంభించినాడు. బుద్ధి పూర్వకంగా మనసా, వాచాదౌర్జన్యవాదమే ఆయన ప్రకటించినాడు.

1942 గందరగోళములకు పూర్తి జవాబ్దారీ నతదేనని ప్రకటించి దేశంచేత భళీ అనిపించుకున్నాడు. జయప్రకాశ నారాయణ విడుదలను పేపరుకుగా కోరినాడు. అరుణ అసఫాలీ ఎక్కడున్నా తన ఇంటికివస్తే నిరాక్షేపణగా ఆహ్వానిస్తానని ప్రకటించినాడు.

తరువాత, ప్రభుత్వ పీఠంలో మకాం వేసిన నెహ్రూకు అహింసాగంథం ఎక్కడ లభ్యమైనది? నేతాజీ పరిస్థితులలో తానే వుంటే, తానూ అపనే చేసివుండేవాడనని ప్రకటించిన నెహ్రూకు, అటుతర్వాత కేయమిలిటరీ వ్యవహారంలో గర్వ సంబంధంగల్గిన సర్కార్ వ్యవహారంలో సన్నిహితమైన సంబంధమును వుంచుకున్న నెహ్రూకు, కాశ్మీర్ యుద్ధం, హైదరాబాద్‌పైకి పోలీసుచర్య జరిపించిన నెహ్రూకు ఎక్కడనుంచి అకస్మాత్తుగా అహింసా ప్రభావం ఇంతతీవ్రంగా కలిగిందో ఊహించలేకున్నాము.

బహుశా ఇది ధర్మచక్రం మహిమ! అది యుద్ధాన్ని, దౌర్జన్యాన్ని వదిలి బుద్ధంశరణం గచ్చామి అన్నటువంటి అశోకచక్రవర్తి చిహ్నంగదా!

ఇటీవల కలకత్తాలో కొన్ని పురాతన కొత్తకట్టుములను వుంచిన ప్రికేరాన్ని చూడబోయినప్పుడు నెహ్రూ నమస్కారం చేసినప్పుడు తీసినఫోటోను చూడగానే, ఆయనలో 'శరణం గచ్చామి' అనే మనస్తత్వం పరిపూర్ణంగా కల్గినట్లు అగుపించింది. రోవిధలన తర్వాత కల్గిన పరిణామం మన ప్రధానమంత్రిలో ప్రధానమైన పరిణామాన్ని కల్గించినట్లున్నది. అహింసా కాండే ఆయనకు ఏవిధమైనన హింసపట్లకూడా అసహ్యభావాన్ని కల్గించి వుంటుంది. ఆమానసిక వాతావరణంలో వారిత్రిక దృష్టి నశించింది. నీ సైంటిఫిక్ దృక్పథం ఏమైనదయ్యా?

లోకమాన్య తిలక్ ద్వారా మొదట ఖుదీరాం బోస్ పేరు దేశంలో మోగిపోయింది. వ్యక్తిహింసావాదంలో ఖుదీరాంబృందం యింతుమించు ఓంప్రథమం, చంద్రశేఖరఆజాద్‌బృందం కడపటి బృందం.

---

శుక్రవారం 15-4-49
6-30 శ్రీ వినాయకలో 9-30
కర్దార్ ప్రొడక్షన్స్‌వారి
# నాటక్

సురయ, అమర్, కన్వర్,
సోఫియా
మ్యూజిక్ _ నౌషద్.
త్వరలో: రక్షరేఖ


శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్యాణాశ్రమము — నెల్లూరు

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-
కుంభకోణము బ్రాంచి:
7, సారంగపాణికోవిల - తూర్పువీధి.
తిరుమహాపల్లి బ్రాంచి:
15, పుళియమరశ్శ వీధి - తెప్పకుళం. P.O.
— అన్ని మందులషాపులలోను దొరుకును —

# పల్లెటూళ్లు

### రేగుంటపాడు

కమ్యూనిస్టులార! కడగండ్లుబడనేల?
ధనికులార! యింత దర్పమేల?
ఘనుడు, రామదాసు గునుపాటి
వెంకన్న చెప్పినట్లు రాజిచేసుకోండి.

—శివారెడ్డి

### సోమరాజుపల్లెస్కూలు (నె. తా.)

ప్రాథమికపాఠశాల ప్రారంభోత్సవం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. గారధ్యక్షతన జిల్లావిద్యాధికారిచే గావింపబడింది. గ్రామాలలోని ప్రజలు ఐకమత్యంగావుండాలన్నా, కర్షక కార్మిక సామరస్యం నెలకొల్పబడాలన్నా విద్య చాలాఅవసరమని, ప్రతిఒక్కరు విద్యనభ్యసించాలని, పెద్దవారుకూడా రాత్రివూట చదువుకొనుటకు ప్రయత్నించాలని అధ్యక్షులవారన్నారు. ప్రారంభకులు మాట్లాడుతూ విద్య వివక్షణాజ్ఞానాన్ని కలుగచేస్తుందని, విద్యలేనివారు మానవులనిపించుకోరని, విద్యవిలువను తెలుసుకొని గ్రామస్థులందరు తమపిల్లలను బడికిపంపి పాఠశాల నభివృద్ధిపరచవలసిందని నుడివిరి. రాజగోపాలరెడ్డిగారి వందనసమర్పణతో సభముగిసింది. —ఒ.వి.

### పెదకొండూరుమజరా

మా మజరాలో మూడుమైళ్లలోపల పెద్దపాడు, పోలంపాడు, వీరారెడ్డిపాలెం, అగ్రహారం, పెదకొండూరు, వీరుకొట్టుపాలెం, అయ్యపరెడ్డిపాలెం గ్రామాలున్నవి. ఈగ్రామాదులు 400 యిండ్లు, 2,600 జనాభా కలిగివున్నవి. ప్రతిదినం దాదాపు 10 పేపర్లు వస్తున్నవి. పోస్టల్ సౌకర్యాలు లేనందున చాలాయిబ్బందిగావుంటున్నది. పోస్టల్ సూపరింటెండెంటుగారు యీకొరతతీర్చవలసిందిగా కోరుచున్నాము.

—పి. యం. కె. రావు.

—తరువాత 6 వ పేజీలో—

—ధాతువృద్ధికి—
★ ఆనందరసాయనము
★ సీసా 1-కి రు 5-0-0 లు
సి- ఆర్- గోపాల్ బ్రదర్సు,
ట్రింకురోడ్డు—నెల్లూరు

# కాళేశ్వరరావు, పళ్లంరాజులలో ఒక్కరికి మంత్రిత్వం?

[1 వ పేజీ తరువాయి]

[illegible]


* * *

[illegible]

— మా మద్రాసు విలేఖరి.

★ నెల్లూరు మణీ టాకీసులో ★

# 16-4-49 నుండి 6-వ వారము




మహాశిల్పి మాయాజాలం, రాక్షస కన్యల మాయామహేంద్రజాలం
భయంకర, హాస్య శృంగారపూరితమైన రసవత్తర సన్నివేశాలు
యింకా యెన్నో!

★ ★ నేడే చూడండి. ★ ★

Printer Publisher & Managing Editor N. V. RamaNiadu ZaminRyot Power Press 170 Thipparajuvari St., Nellore